COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

తేది : ఆగష్టు 18, 2016.

# రాష్ట్ర ప్రజలను మోసగించిన కేంద్రం

ప్రత్యేకహోదా, వెనుకబడిన ప్రాంతాల ప్యాకేజీకోసం ప్రజానీకం ఆందోళన చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం కేవలం రూ.1976 కోట్లు మాత్రమే కేటాయించడం రాష్ట్ర ప్రజలను మోసగించడమే.

రాష్ట్ర ఆర్థికలోటు రూ.16,079 కోట్లు కాగా గతంలో రూ.2,050 కోట్లు మాత్రమే ఇచ్చి ఇప్పుడు మరో రూ.1176 కోట్లు కేటాయింపు కంటితుడుపు చర్య. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఇంతకుముందే భర్తీ చేయవలసిన ఆ మొత్తాన్ని విడతలవారీగా ఇచ్చినా ఇప్పటికీ కనీసం 20% కూడా పూర్తికాలేదు. రాజధాని నిర్మాణానికి రూ. 8వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరితే ఇంతకుముందు రూ.1,050 కోట్లు, ఇప్పుడు మరో రూ.450 కోట్లు మాత్రమే ప్రకటించడం అన్యాయం. వెనుకబడిన ప్రాంతాల ప్యాకేజీగా ఏడు జిల్లాలకు కలిపి ఇప్పటివరకు ఇచ్చింది రూ.750 కోట్లు. ఇప్పుడు ప్రకటించిన రూ.350 కోట్లతో కలిపితే జిల్లాకు రూ. 150 కోట్లు మాత్రమే వస్తుంది. ఇది ఏ మూలకూ చాలదు.

గోరంత సహాయంజేసి కొండంత ప్రచారం చేసుకుంటున్న మోడీ ప్రభుత్వ మోసాన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ప్రత్యేకహోదానూ, పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలి. ఇందుకు అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, ప్రజలను భాగస్వాముల్ని చేయాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి